నవతెలంగాణ

నిజామాబాద్-కామారెడ్డి

1

సోమవారం | డిసెంబర్ 16, 2024 | www.navatelangana.com

ముమ్మరంగా వాహనాల తనిఖీలు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని 44వ జాతీయ రహదారిపై పోలీసులు వాహనాలను ఆదివారం ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, మైనర్లు వాహనాలు నడిపితే జరిమానాతో పాటు శాఖపరమైన చర్యలు తప్పవని పోలీసులు సూచించారు. ఈ వాహనా తనిఖీలలో ఎస్సై సాయికుమార్, కానిస్టేబుల్ సిబ్బంది ఉన్నారు.



కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

వ్యవసాయ పనుల్లో మహిళలు

నవతెలంగాణ-బోధన్

నేటి ఆధునిక కాలంలో పురుషులకు ధీటుగా మహిళలు అన్నీ రంగాల్లో రాణిస్తున్నారనడానికి నిదర్శనం ఈ చిత్రంలోని మహిళలే. సాలూర మండలం సాలంపాడ్ క్యాంప్ గ్రామానికి చెందిన మహిళలు కుటుంబ బాధ్యతల్లో భాగంగా వ్యవసాయ పనుల్లో రాణిస్తున్నారు. పాడి రైతులుగా ఉన్న కుటుంబంలో పురుషులు పొలం పనుల్లో నిమగ్నమైతే, మహిళలు మాత్రం గేదేల పెంపకంలో అంతా తామై నడిపిస్తూ మోపేడ్‌లపై గేదేలకు పచ్చిగడ్డి ఇలా తీసుకొస్తున్నారు. మహిళలే స్వయంగా మోపెడ్‌లు నడుపుతూ పొలానికి వెళ్లి పశువులకు పచ్చిగడ్డి కోసుకువస్తున్నారు. ముఖ్యంగా సాలంపాడ్ క్యాంప్ గ్రామంలో ప్రతి కుటుంబం వ్యవసాయంతో పాటు పశువుల పెంపకం చేపడతారు.



గడ్డి మోపును వాహనంపైన తీసుకెళ్తున్న మహిళలు

మోడుబారిన పల్లె ప్రకృతివనం



పల్లె ప్రకృతివనంలో నరికివేసిన చెట్లు

నవతెలంగాణ-బోధన్

గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశ్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పల్లె ప్రకృతివనంలో సేదదీరడానికి వివిధ రకాల పూల మొక్కలు, నీడనిచ్చె మొక్కలు నాటించింది. అందులో భాగంగానే ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. అంత వరకు బాగానే ఉన్న సాలూర మండలం పాత సాలంపాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతివనంలో మాత్రం ఏపుగా పెరిగిన చెట్లను నరికివేశారు. దాంతో పల్లెప్రకృతివనం మోడుబారిన వనంలా తయారైంది. వేల రూపాయలు వెచ్చించి పల్లె ప్రకృతివనంలో మొక్కలు పెంచితే ప్రస్తుతం పెరిగిన చెట్లను సగం వరకు నరికివేయడంపై గ్రామస్థులు పంచాయతీ సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.



ఆశాజనకంగా కంది పంట

నవతెలంగాణ-రెంజల్

కొందరు రైతులు తమ భూముల్లో పంట సాగుకు సరిపడా నీరు లేకపోవడంతో ఆరుతడి పంటలపై దృష్టి సారిస్తున్నారు. అందుకు నిదర్శనం మండలంలోని నీలా గ్రామానికి చెందిన ఓ రైతే. రైతు కరీముద్దీన్ ప్రస్తుతం కంది పంట సాగుచేస్తున్నాడు. పంట ప్రస్తుతం ఆశాజనకంగా ఉందని ఆయన తెలిపారు. వరి పంటకు బదులుగా పొగాకు, కంది, సోయా, పంటలను పండిస్తూ అధిక లాభాలను గడిస్తున్నట్లు ఆయన పేర్కొన్నాడు. తక్కువ నీటితో పంటలు పండించుకునే అవకాశం ఉందని ఆయన తెలిపాడు. తన 4 ఎకరాల భూమిలో కంది పంట వేయగా.. ప్రస్తుతం ఈ పంట పూత విరగబూసిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.



పెరిగిన డీఏపీ ధర

- రైతు జేబుకు చిల్లు
- డిమాండ్‌కు తగినంత సరఫరా లేకపోవడం
- బ్లాక్ మార్కెట్‌కు తరలించిన వ్యాపారస్తులు
- ఎమ్మార్పీకి రూ.100 నుంచి 200 ఎక్కువ రేటుకు విక్రయం

నవతెలంగాణ-రామారెడ్డి

వ్యవసాయానికి రసాయన ఎరువులు ఎంతో కీలకం. రసాయన ఎరువులు లేనిదే ఈ రోజుల్లో పంట సాగు చేసి పండించడం చాలా కష్టం. అలాంటి రసాయన ఎరువులను ప్రభుత్వం డిమాండ్‌కు తగినంత సరఫరా చేయకపోవడంతో వ్యాపారస్తులు ముందస్తుగా బ్లాక్ మార్కెట్‌కు తరలించి ధరలు పెంచి విక్రయిస్తున్నారు. రైతులకు సాగు భారం పెరిగి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టినా.. రసాయన ఎరువుల, విత్తనాల వ్యాపారస్తులు రైతుల అవసరాలను ఆసరాగా తీసుకొని లబ్ధిపొందుతూ, రైతులను నట్టేట ముంచుతుంటే, అధికారులు చోద్యం చూస్తున్నారు.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మార్కెట్‌లో డీఏపీ డిమాండ్‌కు తగినంత లేకపోవడంతో ఫర్టిలైజర్ వ్యాపారస్తులు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. వర్షాకాలం సీజన్లో డీఏపీ ధర రూ.1350 ఉండగా, ప్రస్తుతం డీఏపీ తగినంత లేదని రైతులతో బహిరంగంగా వ్యాపారస్తులు చెబుతూ రూ.1450 నుంచి 1500 వరకు విక్రయిస్తూ రైతులను నట్టేట ముంచుతూ వ్యాపారస్తులు లబ్ధి పొందుతున్నారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా17 రకాల పంటలు యాసంగిలో 3,90,434 ఎకరాల్లో పంటలు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచన వేశారు. ఈ పంటలకు 19,521.70 డిఏపి, 56340.81 యూరియా మెట్రిక్ టన్నుల రసాయన ఎరువులు అవసరమని అధికారులు అంచనా వేశారు. కానీ ప్రభుత్వం దాదాపు 17000 మెట్రిక్ టన్నులు డిఏపి సరఫరా చేయడంతో వ్యాపారస్తులు ముందస్తుగా గమనించి రూ.1350 ఎమ్మార్పీ రేటు గల బస్తాలను రూ.100 నుంచి 200 వరకు ఎక్కువగా విక్రయిస్తున్నారు. రసాయన ఎరువులు కూడా ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు విక్రయిస్తున్నారు. రైతులు అడిగితేనే రసీదులు ఇస్తామని వ్యాపారస్తులు చెప్పడం ఏంటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విక్రయిస్తున్న రసాయనాలను పంట సాగుకు ఎలా ఉపయోగించాలో చెప్పకుండా, తప్పుడు సమాచారం ఇస్తూ వ్యాపారస్తులు రైతుల బతుకులతో ఆడుకుంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి బ్లాక్ మార్కెట్‌లో ఉన్న డీఏపీని మార్కెట్లోకి తరలించి రైతులకు సరసమైన ధరకు మాత్రమే విక్రయించేలా వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని, రైతు కొనుగోలు చేసిన ప్రతి రసాయన ఎరువులకు, విత్తనాలకు రసీదును ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అధిక ధరకు విక్రయిసేత చర్యలు



ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు రసాయన ఎరువులు విక్రయిస్తే పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. లైసెన్సులను రద్దు చేస్తాం. రైతులు కొనుగోలు చేసిన ప్రతి ఎరువుపై వ్యాపారస్తులు రసీదును అందించాలి.

- తిరుమల ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి

పాత ధర నమోదు చేస్తుండ్రు



పంటసాగు ప్రారంభం కావడంతో వ్యాపారస్తులు రసాయన ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలించి ఎక్కువ రేటుకు రైతులకు విక్రయిస్తున్నారు. ఎందుకని అడిగితే డిమాండ్‌కు తగినంత ఎరువులను ప్రభుత్వం సరఫరా చేయడం లేదని సమాధానం ఇస్తున్నారు. రసీదులపై పాత ధర నమోదు చేస్తున్నారు. కొందరు రైతులకు రసీదులే ఇవ్వటం లేదు. ప్రశ్నిస్తే ఎరువులు నిలువ లేవని సమాధానం ఇస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి సరసమైన ధరకు రైతులకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలి.

- గాండ్ల సాయిలు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు



నిరుపయోగంగా మారిన ఎడపల్లి ఆర్టీసీ బస్టాండ్

మూగబోతున్న ఎడపల్లి ఆర్టీసీ బస్టాండ్

- బస్టాండ్‌లోని రాని ఆర్టీసీ బస్సులు
- భవనమున్నా.. నిరుపయోగం
- మరుగుదొడ్లు ఉన్నా.. నీటి సౌకర్యం సున్నా..

నవతెలంగాణ-ఎడపల్లి

ప్రయాణికుల సౌకర్యం మేరకు గత ప్రభుత్వ హయాంలో లక్షల రూపాయలతో వెచ్చించి నిర్మించిన ఎడపల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ మూగబోతోంది. నిజామాబాద్- బోధన్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న టిఎస్ ఆర్‌టిసి బస్టాండ్ పేరుకు మాత్రమే ఉందని.. బస్సులు మాత్రం బస్టాండ్‌లోకి రావడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బోధన్ డిపో మేనేజర్ నిజామాబాద్-బోధన్ వెళ్లే బస్సులను బస్టాండ్ ఆవరణలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకున్నప్పటికీ అదే తంతు కొనసాగుతోంది. బస్టాండ్లో ఆర్టీసీ కంట్రోలర్ లేకపోవడంతో బస్సులు లోపలికి రావడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. బోధన్-నిజామాబాద్‌కు నిత్యం రాకపోకలు సాగే బస్సులు బస్టాండ్‌లోకి రాకపోవడంతో ఇబ్బందిగా ఉందని ప్రయాణికులు సంబంధిత ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు ఉన్నప్పటికీ అందులో నీటి సౌకర్యం లేదు. పైగా అపరిశుభ్రంగా ఉండడంతో పాటు చుట్టుపక్కల పిచ్చి మొక్కలు మొలిచాయి. నిజామాబాద్ బోధన్ ఇరు ప్రాంతాలకు వెళ్లే చిరు వ్యాపారులు, కళాశాలకు వెళ్లే విద్యార్థులు బస్సుల కోసం రోడ్లపై నిలబడాల్సి వస్తుందని అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి బస్టాండ్‌లోకి బస్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



నీటి సౌకర్యం లేని మరుగుదొడ్లు

- తైబజార్ పేరుతో రైతుల వద్ద నుంచి వసూలు
- లెక్కా పత్రం లేకుండా దండుకుంటున్న వైనం
- వసతులు మాత్రం శూన్యం
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



గంపకు రూ.30

నవతెలంగాణ-కామారెడ్డి

రైతుల అభివృద్ధే తమ ధ్యేయం అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న ప్రభుత్వాలు.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు తాము పండించిన కూరగాయలను సైతం విక్రయించాలంటే.. తైబజార్ పేరుతో గంపకు రూ.30 చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది.

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని సిఎస్ఐ చర్చి ఖాళీ స్థలంలో రోజువారి సంత కొనసాగుతోంది. ఇక్కడికి కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి, సదాశివనగర్, కామారెడ్డి, రామారెడ్డి తదితర మండలాల నుంచి రైతులు తమ పంట పొలాల్లో పండించిన కూరగాయలను తెచ్చి విక్రయిస్తుంటారు. అయితే ఇక్కడ అమ్ముకోవాలంటే మున్సిపల్‌కు తైబజార్ పేరుతో అధిక డబ్బులు చెల్లించాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము తెచ్చిన కూరగాయలు అమ్మితే రూ.100 రాకున్నా అందులో నుంచి రూ.30 మున్సిపల్‌కు చెల్లించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారుల వద్ద తైబజార్ డబ్బులు వసూలు చేసుకుంటే సరిపోద్ది కానీ.. తైబజార్ వ్యక్తులు రైతుల వద్ద సైతం వసూలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.

వసతులు శూన్యం..

చుట్టుపక్కల గ్రామాల నుంచి రైతులు ఉదయం పూట వచ్చి సాయంత్రం వరకు తమ కూరగాయలను విక్రయిస్తుంటారు. ఇందులో మహిళ, పురుష రైతులు ఉంటారు. వీరి దగ్గర డబ్బులు మాత్రమే వసూలు చేస్తున్నా.. వీరికి కావాల్సిన తాగునీరు, కూరగాయలు అమ్ముకునే చోట నీడ, వ్యక్తిగత మరుగుదొడ్లను మాత్రం కల్పించడంలో మున్సిపల్ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో కూరగాయలు విక్రయించే రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా మహిళలు మాత్రం మరుగుదొడ్లు లేకపోవడంతో తమ సమస్య చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నామని మహిళా రైతులు వాపోతున్నారు.

గంపకు రూ.30 వసూలు..

కృష్ణాజీవాడి గ్రామానికి చెందిన రైతు తన శనగ పంటలో అంతర్ పంటగా దోసకాయను పండించాడు. వాటిని అమ్ముకోవడానికి కామారెడ్డిలో సిఎస్ఐ చర్చి ఖాళీ స్థలంలో రోజువారి సంతలో దోసకాయలు అమ్ముతుంటే తైబజార్ వ్యక్తి వచ్చి రూ.30 వసూలు చేశాడని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.



గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

- పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్
- సగానికి పైగా అభ్యర్థులు గైర్హాజర్
- కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ పరీక్ష



నిజామాబాద్ సిటీ: పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/ కంఠేశ్వర్/కామారెడ్డి/ఆర్మూర్

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్‌లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 19,855 మంది అభ్యర్థులకు గాను, 9070 మంది హాజరు కాగా, 10,785 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. మధ్యాహ్నం సెషన్‌లో మొత్తం 19,855 మంది అభ్యర్థులకు గానూ 9020 మంది విద్యార్థులు హాజరయ్యారు. 10,835 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఇంచార్జీ సీపీ

కంఠేశ్వర్ : గ్రూప్ 2 మొదటి సేషన్స్ పరీక్ష నేపథ్యంలో నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సి. హెచ్.సింధూశర్మ, ఐ.పి.యస్ ఆధ్వర్యంలో వివిధ కళాశాలలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆదివారం పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. 63 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్‌ను అమలు చేస్తూ పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు పోలీస్ కమిషనర్ (ఎ.ఆర్) శంకర్ నాయక్, ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.ఐలు, సిబ్బంది విధి నిర్వాహణలో పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రారంభమైన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలను జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని పరిధిలో ఉన్న 19 గ్రూప్-2 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రతా ఏర్పాటు చేశామని, పరీక్ష కేంద్రాల వద్ద, వివిధ రూట్‌లలో ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి, ఎస్ఐ స్థాయి అధికారులను నియమించామని తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు పలు సలహాలు, సూచనలను అందజేశారు. అడిషనల్ ఎస్పీ వెంట డిఎస్పీ నాగేశ్వరరావు, సి.ఐ చంద్రశేఖర్‌రెడ్డి, టౌన్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది తదితరులున్నారు.

సగానికంటే ఎక్కువ అభ్యర్థులు గైర్హాజరు..

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలకు ఉదయం 8085 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 3971 మంది అభ్యర్థులు హాజరై 4114 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం రెండవ పేపర్‌కు 8085 అభ్యర్థుల హాజరు కావాల్సి ఉండగా 3917 మంది అభ్యర్థులు మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఉదయం కంటే మధ్యాహ్నం 54 మంది గైర్హాజరయ్యారు.

ఆలస్యంగా వచ్చి వెనుదిరిగిన అభ్యర్థులు..

గ్రూప్ 2 పరీక్షలకు ఆదివారం ఉదయం 9:30 గంటల వరకు పరీక్ష కేంద్రాల్లో ఉండాల్సిన అభ్యర్థులు ఐదు, పది నిమిషాలు ఆలస్యంగా రావడంతో వారిని గేటు వద్ద ఉన్న అధికారులు లోపలికి అనుమతించకపోవడంతో వారు బరువెక్కిన గుండెలతో వెనుదిరిగారు. ఆలస్యంగా వచ్చిన వారిలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన వారితోపాటు బాన్సువాడ, సిరిసిల్ల జిల్లా గంరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన రేణుక తదితరులున్నారు.

ప్రారంభమైన గ్రూప్ 2 అర్హత పరీక్ష

ఆర్మూర్ : గ్రూపు 2 అర్హత పరీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. పట్టణంలోని 12 సెంటర్లను ఏర్పాటు చేయగా, పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మొత్తం 3988 మంది అభ్యర్థులు పరీక్షలు రాయవలసి ఉండగా.. 1375 మంది హాజరుకాగా, 2613 మంది అభ్యర్థులు గైరాజరయ్యారు.



కంఠేశ్వర్: పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న ఇంచార్జి సీపీ



కామారెడ్డి: పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న అడిషనల్ ఎస్పీ అడ్మిన్

బాపూజీ వాచనాలయం కాపాడుకోవడం మనందరి బాధ్యత

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బాపూజీ వచనాలయాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బాపూజీ వచనాలయ పరిరక్షణ సమితి కమిటీ సమావేశాన్ని బాపూజీ వచనాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ కోనేరు సాయికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. వచనాలయం ప్రజలకు అందుబాటులో, జిల్లా కేంద్రం నడిబొడ్డులో ఉందని, వాచనాలయాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. తమ పార్టీ తరపున వాచనాలయ పరిరక్షణ సమితికి పూర్తిగా సహకరిస్తామని అన్నారు. సిపిఐ నగర కార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు తలపించే విధంగా బాపూజీ వాచనాలయ ఎన్నికలు జరిగాయని తెలిపారు. గతంలో పనిచేసిన అధ్యక్షులు, ప్రస్తుత అధ్యక్షులు అని చెప్పుకుంటున్న వ్యక్తి తమకు అనుకూలంగా ఉన్నవారిని సభ్యులుగా చేర్పించి గెలిచారని అన్నారు. ఈ అక్రమార్కుల గుప్పిట్లో వచనాలయంలో వీరు అక్రమాలకు పాల్పడుతున్నారని, వీరికి వ్యతిరేకంగా పోరాటంలో తమ పార్టీ ప్రతి కార్యక్రమంలో కలిసి ఉంటుందని తెలిపారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ తరపున శివ మాట్లాడుతూ బాపూజీ వచనాలయం కొంతమంది తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి, ఎందుకు ఇంత అష్ట కష్టాలు పడుతూ ఎన్నికల్లో ఇతరులు పోటీ చేయించ నీయకుండా 5 సంవత్సరాలు 3 సంవత్సరాలు అంటూ నిబంధనలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. పౌర హక్కుల సంఘం నాయకులు ప్రముఖ న్యాయవాది ఆల్గోట్ రవీందర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇంతవరకు బాపూజీ వచనా లయంలో ఏం జరుగుతుందో తెలియదని, కానీ ఎన్నికల ద్వారా వాస్తవాలు కొన్ని బయటకు వస్తున్నాయని, పూర్తి వాస్తవాలు బయటపెట్టి వచనాలయాన్ని పేద ప్రజలకు, పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం వెళ్లే వారికి ఉపయోగపడేటట్లు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు విద్యార్థి నాయకుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సిరి హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ విశాఖనగర్ కాలనీ రోడ్డు దగ్గర గల సిరి హాస్పిటల్ వైద్యులు పి.లింగారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామ పాఠశాలలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గ్రామంలో 400 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఉచిత షుగర్, ఈసీజీ, కొలెస్ట్రాల్, రక్త పరీక్షలు నిర్వహించారు. వైద్యులు పి శిరీష, అజయ్ రెడ్డి, శ్రీకాంత్, సునీల్, ఈశ్వంత్, సౌమ్య. తదితరులు పాల్గొని ఉచిత సేవలు అందించా రు. ప్రజల ఆరోగ్యాలపై శ్రద్ధ చూపుతూ ఉచిత సేవలు అందించటం అభినందనీయమని గ్రామస్తులు అన్నారు.


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఆలయ నిర్మాణానికి రూ.25వేల విరాళం అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో నిర్మిస్తున్న నూతన అయ్యప్ప ఆలయానికి జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల కేంద్రానికి చెందిన దీకొండ సాయికృష్ణ-సుమన శ్రీ దంపతులు రూ. 25వేల విరాళాన్ని అందజేశారు. ఆదివారం విరాళం మొత్తాన్ని అయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణానికి ఆర్థికంగా తోడ్పాటు అందించిన వారిని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. వారికి వారి కుటుంబానికి అయ్యప్ప ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బద్దం రాజశేఖర్, బద్దం రాజేష్, అయ్యప్ప మాలధారణ స్వాములు ఆకోజి అజయ్, వేణు, ప్రతాప్, రవి, జితేందర్, మణికంత, రోహిత్, భవన్, తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం చేస్తున్న సాయికృష్ణ దంపతులు

ఆశాల సమస్యల పరిష్కారం కోసం బస్సుజాతా

- పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి
- ఫిబ్రవరి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రూ.18వేలు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి
- బస్‌జాతాను జయప్రదం చేయండి
- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలను పరిష్కరించాలని ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం 18 వేల రూపాయలు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆశ వర్కర్ల బస్సు జాతర జయప్రదం చేయాలని కోరుతూ బస్సుజాత పోస్టర్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. డిసెంబర్ 19న నిజామాబాద్ జిల్లా కేంద్రానికి బస్సు జాత వస్తుందని, ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిందన్నారు. ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18వేలు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా ఉన్నతాధికారులకు, ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తి చేశారని, నిరంతరం నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తుందని, ఈ పరిస్థితిలో ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15-31 వరకు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త బస్ జాతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాతాలో ఆశాలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్‌హెచ్‌ఎమ్ స్కీంలో భాగంగా 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్లు పని చేస్తున్నారు. ప్రభుత్వం ఆశాలకు చెల్లించేది పనిని బట్టి పారితోషికం మాత్రమే. ప్రతిరోజు ఉదయం నుండి రాత్రివరకు పనిలో ఉండాలని లేకపోతే పారితోషికాలు తగ్గిస్తామని ఆశాలను అధికారులు బెదిరిస్తున్నారని తెలిపారు. డెలివరీల సందర్భంగానైతే 2, 3 రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద ఆశాలు పడిగాపులు కాస్తున్నారని అన్నారు. అశాస్త్రీయమైన పద్ధతిలో టిబి స్పుటమ్ డబ్బాలను ఆశాలతో మోయిస్తున్నారని, కేవలం రూ.9,750 పనిని బట్టి పారితోషికాలు మాత్రమే చెల్లిస్తున్నారని తెలిపారు. ఆశల సమస్యల పరిష్కారం కోసం జరిగే ఆశయాల బస్సు జాతలో ఆశాలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి రేణుక, రాధ, సరిత, లక్ష్మి, విజయ, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, నాయకులు

ఘనంగా దత్త జయంతి వేడుకలు


వేడుకల్లో పాల్గొన్న ప్రజలు

నవతెలంగాణ-బాల్కొండ

దత్త జయంతిని పురస్కరించుకొని ఆదివారం దత్తాత్రేయ సాయిబాబా ఆలయాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోదేపల్లి, చిట్టాపూర్ సాయిబాబా ఆలయాలల్లో దత్తాత్రేయ జయంతి వేడుకలను ఆయా గ్రామాల ఆలయ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం దత్తాత్రేయ జయంతి, మహా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేటి నుండి ఉప్లూర్‌లో అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్‌లో రుషికొండ అయ్యప్ప స్వామి ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమవుతున్నట్లు గురుస్వామి భూమన్న తెలిపారు. ఆలయ అభివృద్ధి కమిటీ, స్థానిక గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని తెలిపారు. బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరణ్ శర్మ నేతృత్వంలో నిర్వహిస్తున్నాట్లు చెప్పారు. సోమవారం శివపార్వతుల కళ్యాణం ఉంటుందని, మంగళవారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం, అయ్యప్ప లక్ష పుష్పార్చన, మహా పడిపూజ, అఖండ జ్ఞాన జ్యోతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద భక్తులకు పెద్ద ఎత్తున అన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని అయ్యప్ప ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు.

లయన్స్ సేవలకు పతకం అందజేత



పతకం అందుకుంటున్న చెరుకు పృథ్వీరాజ్

నవతెలంగాణ-ఆర్మూర్

లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాతపురం చేస్తున్న సేవ కార్యకలాపాలకు గాను ఆదివారం హైదరాబాద్ లయన్స్ భవన్ లో అధ్యక్షులు చెరుకు పృథ్వీరాజ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పతకం డిసిపి మధుకర్ స్వామిద్వారా అందుకున్నట్టు తెలిపారు. ఇకముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాజేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు .

మల్లికార్జున స్వామి ఆలయం వద్ద అన్నదానం

- పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ, మాజీ ఎంపిటిసి


పూజలు నిర్వహిస్తున్న పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్‌పల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం లో అన్నదానం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. మల్లికార్జున స్వామి ఆలయం వద్ద మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్ జక్రం పెల్లి మాజీ ఎంపిటిసి తాటిపల్లి నర్సారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్లూర్‌లో అన్న వితరణ కార్యక్రమం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్‌లో శ్రీ షిరిడి సాయి ఆలయం వద్ద దత్త పూర్ణిమను పురస్కరించుకొని ఆదివారం అన్న వితరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా ఆలయ పూజారి హన్మాండ్లు ఆధ్వర్యంలో బాబా ఉత్సవమూర్తికి మహాభిషేకం, భక్తుల సమక్షంలో పల్లకి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు పెద్ద ఎత్తున అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు యెనుగందుల శశిధర్, పోలేపల్లి లచ్చయ్య, ఉట్నూరి రవి గౌడ్, పసుపుల రాజేందర్, పోతు మురళి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



నిజామాబాద్ సిటీ: మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షులు సత్యానంద్


కంఠేశ్వర్: కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్‌యూటీఎఫ్
- కళ్లకు గంతలు కట్టుకుని నిరసన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కంఠేశ్వర్

సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్యానంద్, రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని ధర్నా చౌక్‌లో ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లుడుతూ.. ఎస్ఎస్ఏ ఉద్యోగులు, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో, అర్బన్ రెసిడెన్సియల్ స్కూల్‌సలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. ప్రతి ఉద్యోగికి జీవిత భీమా సౌకర్యం కల్పించాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ 20లక్షలు ఇవ్వాలనిడిమాండ్ చేశారు. తొమ్మిది రోజుల నుంచి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బోధన నిలిచిపోయిన 'కల్లుండి చూడలేని కబోదిలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని'... అందుకే తాము కళ్లకు గంతలు కట్టుకుని నిరసన చేస్తున్నామని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజు అన్నారు. రెగ్యులరైజేషన్ సత్వరమే చేయాలని కోరారు. ఈ దీక్షలకు సంఘీభావం తెలిపిన తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు బద్రీనాథ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల సాధనకు తమ సంఘం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో తపస్ జిల్లా నాయకులు కిషన్, నర్సయ్య, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సాయన్న, డిచ్‌పల్లి మండల బాధ్యులు రవీందర్, పిఆర్‌టియు ఆలూరు మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ ప్రధాన కార్యదర్శి భూపేందర్ మహిళా అధ్యక్షురాలు గంగామణి, నాయకులు ప్రకాష్, అప్సర్, రవి కిరణ్, జాన్ సత్యపాల్ గంగాధర్, ప్రభు, రమేష్, రాణి, సుప్రజ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణం.. కమనీయం..

- ఘనంగా 20వ వార్షికోత్సవం
- ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబల కళ్యాణ మహోత్సవం


కళ్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో 20వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి- గోవిందా మాంబల కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారం పూజారి ప్రవీణ్ పంతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి- గోవిందమాంబల కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ముందుగా ఎదుర్కోలు నిర్వహించారు.కళ్యాణ ఘట్టాన్ని పూర్తి చేశారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రికి భజన కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా భక్తులకు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, మండలంలోని భక్తులు పలువురు పాల్గొన్నారు.

స్ప్రౌట్స్ ద కెరీర్ ఫెయిర్‌పై అవగాహన

- ప్రెసిడెన్సి పాఠశాలలో ఘనంగా కార్యక్రమం

నవతెలంగాణ-మోపాల్

మోపాల్ గ్రామ శివారులో గల ప్రెసిడెన్సి ఉన్నత పాఠశాలలో ఆదివారం స్ప్రౌట్స్ కెరీర్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సైకలాజికల్‌కు సంబంధించి అంశాలతో కూడిన సైకోమెట్రిక్ టెస్ట్ వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో అశోక్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా డీఈవో అశోక్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో విద్యార్థులకు, తల్లిదండ్రులకు చక్కని ప్రణాళికతో ముందుకు వెళ్లడానికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. మనిషి జీవితంలో ఎన్నో సాధించాలని అనుకుంటారు.. తీరా వయసు అయిపోయాక ఏదీ సాధించలేదని మదన పడుతుంటారని తెలిపారు. అలా అనుకున్న లక్ష్యాన్ని సాధించిన వారు కొందరు మాత్రమే ఉంటారని అన్నారు. మరికొందరు జీవితంలో వచ్చే సమస్యలతో సతమతమవుతూ.. జీవితంతో రాజీ పడి జీవిస్తుంటారని, అలా కాకుండా భవిష్యత్తులో అనుకున్న గమ్యాన్ని చేరుకోవడానికి అనుకున్న ఉద్యోగాన్ని పొందడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్ప్రౌట్స్ ఐదు సంవత్సరాల్లో భాగంగా 15 స్టాల్స్‌ని కూడా ఏర్పాటు చేశారు. స్టడీ అబ్రాడ్, డిప్లమో కోర్సెస్ ఎన్డీఏ అండ్ స్పోర్ట్స్, మెడిసిన్, హొటల్ మేనేజ్మెంట్, ఆర్ట్స్, హ్యుమానిటీస్, సోషల్ సైన్స్ అండ్ లా మొదలగునవి ఉన్నాయి. వివిధ రంగాలలో నిష్ణాతులైన విద్యారంగ నిపుణులను ఆహ్వానించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఎంచుకునే రంగం పట్ల వారికున్న శ్రద్ధాసక్తులను ప్రోత్సహించి, వారికి చక్కగా విశ్లేషించి, వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శమంత, పాఠశాల డైరెక్టర్ నల్ల శ్రావ్య, పాఠశాల ప్రధానాచార్యులు పవన కుమార్, హెచ్ఆర్ఎం కృపానిధి, ఈవెంట్ ఇంచార్జ్ రవి కిరణ్, శశాంక్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నిపుణులు



వైద్య ఆరోగ్యశాఖలో 4 సపోర్ట్ ఇంజనీర్ ఉద్యోగాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని జాతీయ ఆరోగ్యమిషన్ విభాగంలో పనిచేయడానికి నాలుగు ఇంజనీర్ ఉద్యోగాల కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా డిఎంఅండ్ హెచ్ ఓ రాజశ్రీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఇంజనీరింగ్ డిగ్రీ అయినా, బిటెక్, ఎంసిఏ అర్హత కలిగి, కనీసం నాలుగు సంవత్సరాల టెక్నికల్ అనుభవం కలిగి ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. నెలసరి వేతనం రూ. 35 వేలు చెల్లించబడతాయని, అర్హులైన వారు దరఖాస్తులను ఈనెల 16 నుంచి 23 సాయంత్రం 5 గంటలలోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందజేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ రాజశ్రీ తెలిపారు.

మానవ జీవితంలో ధ్యానం అవసరం


మాట్లాడుతున్న వనితరాజు

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండలం బోదేపల్లి ధ్యాన దంపతులు మీసాల వనిత రాజు ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరం అహింసాయుత మహాకరణ మేఘ శాఖాహార ర్యాలీ, దత్త పౌర్ణమి సందర్భంగా పౌర్ణమి అఖండ ధ్యానాన్ని నిర్వహించడం జరిగింది.ఈ ధ్యాన జ్ఞాన కార్యక్రమానికి జ్ఞానదాతగా ధ్యాన జగత్ పబ్లిషర్ సీనియర్ గ్రేట్ పిరమిడ్ మాస్టర్ కేశవ రాజు హైదరాబాదు నుండి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధ్యానం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని, మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, ఆనందం కోసం ధ్యానం చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆత్మీయ అతిథిగా విచ్చేసిన నందిపేట కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు బాలయోగి శ్రీరాములు మహారాజు మాట్లాడుతూ.. ఆనందకరమైన జీవితానికి ధ్యానమే మార్గమని అన్నారు. తల్లిదండ్రులను పూజించాలని గురువులను గౌరవించాలని హితవు పలికారు. కార్యక్రమంలో పిఎస్-ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, సీనియర్ పిరమిడ్ మాస్టర్లు బొడ్డు దయానంద్, మామిడి లక్ష్మారెడ్డి, డాక్టర్ అమరవాజి శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, హనుమాన్ దాస్, సుదర్శన్, సత్యనారాయణ, రాజు, 500పైగా ధ్యాన బంధువులు పాల్గొన్నారు.

బాపూజీ వచనాలయ అభివృద్ధికి సహకరించండి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బాపూజీ వచనలయానికి అభివృద్ధికి సహకరించాలని రూరల్ ఎంఎల్ఏ భుపతిరెడ్డి, ఉర్దూ అకాడమి చైర్మెన్ తాహెర్ బిన్ హందన్‌ను కమిటీ సభ్యులు కోరారు. నిజామాబాద్ నగరం లోని రూరల్ శాసనసభ్యులు భూపతిరెడ్డి, ఉర్దూ అకాడమి, చైర్మెన్ తాహెర్ బిన్ హందన్‌ను బాపూజీ వచనలయ అధ్యక్షులు గడ్డం భక్తవత్సలం నేతృత్వంలో నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు ఈ సందర్భంగా రూరల్ శాసనసభ్యులు మాట్లాడుతూ బాపూజీ వచనలయానికి పూర్వ వైభవం తీసుకోనిరావలన్నారు ఎంతో మంది విద్యార్థులు బాపూజీ వచనలయం లో చదువుకొని ఉన్నత స్థాయి లో ఉన్నారని అన్నారు. విద్యార్థులకు అన్నిరకాల బుక్స్ అందుబాటులో ఉంచాలని కమిటీ సభ్యులకు కోరారు. ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల చరిత్ర కల్గిన బాపూజీ వచనలయ అభివృద్ధికి నగర ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని పిలుపునిచ్చారు_ త్వరలోనే నూతన భవనాన్ని పూర్తి చేసి నూతన సౌకర్యాలతో కూడిన లైబ్రరిని అందుబాటులో ఉంచాలని నూతన కమిటీని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారం అవసరం ఉన్న సహకరిస్తానని అన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గడ్డం భక్తవత్సలం మాట్లాడుతూ అన్ని రకాల నూతన టెక్నాలజీతో విద్యార్థుల కు అందుబాటులో వచనలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. డిజిటల్ లైబ్రరిని జిల్ల విద్యార్థులకు అందించాలని ఆలోచన తో ముందుకు వెళ్తున్నామని, దానిలో భాగంగానే ఎంఎల్ఏ సహకారం కావాలని కోరారు అందుకు అయనా సానుకూలంగా స్పందించారని భక్తవత్సలం తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి మీసాల సుధాకర్ రావు, కోశాధికారి బి. గంగాధర్ రావు, ఉపాధ్యక్షులు భవంతి దేవిదాస్, సంయుక్త కార్యదర్శి ఏఎస్ సాంబయ్య, సభ్యులు లక్కం రెడ్డి, కోవూరు జగన్, ఆమండ్ విజయ్,పుల్లం హనుమండ్లు,అరేట్టి లక్ష్మి నారాయణ, గందరి మహిపాల్ రెడ్డి, ప్రతాప్ రుద్ర, గోవింద్ ప్రసాద్ జవర్,పాటి అనిల్ రెడ్డి, మహ్మద్ ఖాయ్యుం, తదితరులు పాల్గొన్నారు.


సెమ్మెల్యేను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ
మనగొంతుక తెలుగు దినపత్రిక
3
కామారెడ్డి
సోమవారం | డిసెంబర్ 16, 2024 | www.navatelangana.com

మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో గల దస్తగిరి ఆశ్రమంలో దత్త జయంతిని పురస్కరించుకొని ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ వేదపండితుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీనివాస్ భద్రి మాజీ ఎమ్మెల్యే సురేందర్‌ను వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం దస్తగిరి ఆశ్రమ కమిటీ సభ్యులు శాలువాను కప్పి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్‌కుమార్, ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు ఎగుల నర్సింలు, మున్సిపల్ కౌన్సిలర్లు ఎరుకల సాయిలు, శ్రీనివాస్ నాయక్, మాజీ సర్పంచ్ రఘువీర్ గౌడ్, శ్రావణ్, ఇమ్రాన్, గంగారెడ్డి, భర్కాత్, నాగం సురేందర్, నాగరాజు, రవి, మనోజ్, కృష్ణారెడ్డి, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

బస్వాపూర్‌లో ఘనంగా మల్లన్న పండుగ

నవతెలంగాణ-జుక్కల్


మల్లన్న పండుగలో పాల్గొన్న గ్రామస్తులు

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఆదివారం మల్లన్న పండుగను కురుమ కులస్తులు ఘనంగా నిర్వహించారు. మహిళలు హారతులతో, నిండు కళశాలతో నైవేద్యం తీసుకొని గ్రామంలోని హనుమాన్ మందిరం నుంచి మల్లన్నగుడి వరకు ఒగ్గుడోలు భజనలతో ఊరేగింపుగా వెళ్లారు. ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బస్వాపూర్ మాజీ సర్పంచులు సురేష్ గొండ, రవిశంకర్, కురుమ కులస్తులు జల్దేవర్, రఘునాథ్, ఎం.ఏక్‌నాథ్, వాగుమారి మొగులాజి, దొడ్డికింది బాబు, వాగుమారి సురేష్, మేత్రి రామ్‌గొండ, లక్గొండవర్ మల్లికార్జున్, జల్దేవర్ రామ్‌గొండ, దొడ్డికింది రాజు, దొడ్డికింది రామ్‌గొండ. పాపికొండ, మలుగొండ. పల్లెవర్ చంద్రపాల్, పల్లెవార్ మారుతి, వాగుమారి జ్ఞానోబా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కండ్లు తెరవాలి

- సమస్యలను పరిష్కరించాలి
- కండ్లకు గంతలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-కామారెడ్డి



కండ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

ప్రభుత్వం వెంటనే కండ్లు తెరిచి తమకు న్యాయం చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మె 6వ రోజులో భాగంగా ఆదివారం ఉద్యోగులు కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ.. సినిమా హీరో అల్లు అర్జున్ కారణంగా చనిపోయిన వ్యక్తి విషయంలో స్పందించిన తీరు బాగుందని, అలాగే సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేసి మరణం పొందిన వారికి ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా అందలేదని, వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటికీ పరిష్కారం ఒకటేనని, తమను క్రమబద్ధీకరిస్తే ప్రభుత్వ ఉద్యోగులకు లభించే అన్ని సౌకర్యాలు తమకు అందాలన్నా సీఎం ఇచ్చిన హామీని తక్షణమే నిలబెట్టుకోవాలని కోరారు. సోమవారం నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యల పట్ల చర్చించి తగు న్యాయం చేస్తారన్న పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో తమ డిమాండ్‌ను పరిష్కరించకుంటే రానున్న రోజుల్లో ప్రజా సంఘాల మద్దతు కోరుతూ నిరవధిక సమ్మెను ఉధృతం చేసి విద్యా వ్యవస్థను స్తంభింపచేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. టిపిటిఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు సమ్మెకు మద్దతిస్తూ వారి సమస్యలు పరిష్కరించేవరకు తమ సంఘంలో ఉన్న ఉపాధ్యాయులను కేజీబీవీలకు డిప్యుటేషన్‌కు పంపమని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు లింగం, వేణుగోపాల్, నళిని దేవి, భగత్, సమగ్ర శిక్ష నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్, రాములు, శ్రీవాణి, శైలజ, మాధవి, సరోజన, కాళిదాస్, లింగం, కవిత, బన్సీలాల్, రాజు, మౌనిక, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు పాలు, పండ్లు అందజేత

- మతసామరస్యాన్ని చాటిన ముస్లిం యువకుడు


స్వాములకు పండ్లు అందజేస్తున్న ముస్లిం యువకుడు

నవతెలంగాణ-బిచ్కుంద

మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావంతో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు పాలు, పండ్లు అందజేసి ఓ ముస్లిం యువకుడు మతసామరస్యాన్ని చాటుకున్నాడు. బిచ్కుంద మండలంలోని బండారెంజల్ గ్రామానికి చెందిన అలీ గోపన్‌పల్లి చౌరస్తాలో గల అయ్యప్ప స్వామి మందిరంలో 130 అయ్యప్ప మాలదారులకు పాలు, పండ్లు అందజేశారు. అనంతరం అలీ మాట్లాడుతూ.. కఠోరమైన అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు పాలు, పండ్లు అందజేయడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, కులమతాలు వేరైనా సమానత్వంతో సోదర భావంతో మెలగడం వలన సుఖ సంతోషాలతో అందరం దైవ మార్గంలో జీవించవచ్చని అన్నారు. అయ్యప్ప సేవా ట్రస్ట్ తరఫున ట్రస్ట్ సభ్యులు అలీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అస్పత్‌వార్ అశోక్, ప్రేమ్‌కుమార్, నౌషా నాయక్, వెంకటేష్, పండరి, సాయినాథ్ అయ్యప్ప స్వామి మాలదారులు ఉన్నారు.

లెండి పూర్తి చేయడమే లక్ష్యం

- పట్టుబడుతున్న ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి విన్నపం

నవతెలంగాణ-మద్నూర్

సంయుక్తంగా ఇరు రాష్ట్రాలు కలిసి నిర్మాణం చేపట్టిన జగమొండి లెండి అంతరాష్ట్ర ప్రాజెక్టు నిర్మాణం పనులు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉంటున్నాయి. అంతర్రాష్ట్ర లెండి ప్రాజెక్టు పూర్తి చేయడమే తమ లక్ష్యమని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు పలుమార్లు రైతులకు హామీనిస్తూ వస్తున్నారు. ఇటీవల నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల కోసం వచ్చిన రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి జుక్కల్ ఎమ్మెల్యే రైతుల ఆశలు నెరవేర్చండి అంటూ విన్నవించారు. లెండి ప్రాజెక్ట్ నిర్మాణం కోసం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, అప్పటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్‌బి చౌహన్ కలిసి ఇరు రాష్ట్రాలు సంయుక్తంగా నిర్మించడానికి 1983-84 సంవత్సరంలో ఒప్పందాలు జరుపుకున్నట్లు తెలుస్తోంది.

ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం దాదాపు 40 సంవత్సరాల క్రితం ఒప్పందాలు జరిగినా.. అంతరాష్ట్ర లెండి ప్రాజెక్టు పూర్తి చేయడంలో మన రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆరోపణలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాకపోయినా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలోనైనా అంతర్రాష్ట్ర లెండి ప్రాజెక్టు నిర్మాణానికి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేని పరిస్థితి నెలకొంది. 40 ఏండ్లుగా కాలంగా పూర్తి కాకుండా జగమొండిగా మారిన ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రస్తుతం జుక్కల్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న తోట లక్ష్మీ కాంతారావు మహారాష్ట్ర అధికారులతో చర్చలు జరిపారు. ప్రాజెక్టును సందర్శించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎమ్మెల్యే విన్నవించారు. వెనుకబడ్డ జుక్కల్ ప్రాంతం వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం అంతర్రాష్ట్ర లెండి ప్రాజెక్టు పూర్తి చేస్తే నియోజకవర్గంలోని మద్నూర్, బిచ్కుంద, డోంగ్లి మూడు మండలాల వ్యవసాయానికి సాగునీరు అందుతుంది. 22 వేల ఎకరాలు సాగులోకి వస్తుందని ఇక్కడి రైతులు ఆశపడుతున్నారు. అంతర్ రాష్ట్ర లెండి ప్రాజెక్టు పూర్తయితే వెనుకబడ్డ జుక్కల్ నియోజకవర్గంలోని మూడు మండలాలకు సాగునీరు అందించడం ప్రజల ఆశలు నెరవేర్చిన ఘనత జుక్కల్ ఎమ్మెల్యేకే దక్కుతుంది.

రైతులను చూసి మోడీ సర్కార్ భయపడుతోంది

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


మాట్లాడుతున్న వి.ప్రభాకర్

రైతులను చూసి మోడీ సర్కార్ భయపడుతూ ఢిల్లీలో అడుగు పెట్టనీయడం లేదని, దేశానికి అన్నం పెట్టే రైతుపై మోడీ సర్కార్ విదేశ సైనికులపై చేసే దాడి సైతం మర్పించే విధంగా ఉందని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపికేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ అన్నారు. నిజామాబాద్‌లోని ఎన్ఆర్ భవనంలో ఆదివారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎస్.సురేష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా (ఏఐపికేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్ మాట్లాడుతు ఎమ్మెస్పి గ్యారెంటీ చట్టంతో పాటు ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం తీసుకున్న రైతుల భూములకు, 2013 ప్రకారంగా న్యాయపరమైన ధర కట్టి ఇవ్వాలని డిమాండ్‌తో పాటు 11 అంశాలను పరిష్కరించాలని ఢిల్లీ సరిహద్దులోని శంభు సరిహద్దు ప్రాంతంలో రైతాంగం శాంతియుతంగా పాదయాత్ర ప్రారంభించారని, హైకోర్టు సూచనల మేరకు రైతులు కాలినడకన బయలుదేరితే మీరు రైతులేనా రుజువు చేసుకోండని పోలీసుల అడ్డగించడం, రైతులను బలప్రయోగం, భాష్పవాయువు, జలఫిరంగుల ప్రయోగం చేయడం సిగ్గు చేటని అన్నారు. ఈ దాడిని ప్రజాస్వామికవాదులంతా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపికేఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐకేఎంఎస్) అధ్యక్షులు పెద్దివెంకట్రాములు, బొంబాయి గంగారాం, ఏఐకేఎంఎస్ జిల్లా వేల్పూర్ భూమయ్య, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపికేఎస్) రాష్ట్ర కార్యదర్శి బి.దేవరాం, రైతు సంఘం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక స్థాయి పాఠశాలలను బలోపేతం చేయాలి

- టిఎస్పిటిఏ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబాసి నరేందర్

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక స్థాయి పాఠశాలలను బలోపేతం చేయాల్సిన టిఎస్పిటిఏ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబాసి నరేందర్ డిమాండ్ చేశారు. రాష్ట్రస్థాయి కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక స్థాయి పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డిఏ బిల్లులను వెంటనే చెల్లించాలని, వీటితోపాటు మెడికల్ బిల్లులను చెల్లించాలని, ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలన్నారు. ప్రాథమిక ఉపాధ్యాయులను హైస్కూల్లో డిప్యూటేషన్ రద్దు చేసి వారిని ప్రాథమిక పాఠశాలలోకి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సభాధ్యక్షులు సయ్యద్ షౌకత్ అలీ, ప్రధాన కార్యదర్శి రోహిత్ రాథోడ్, అసోసియేట్ ప్రెసిడెంట్ సుధారాణి మేడం, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాతరి అమృతరావు అమ్మ మ్యాతరి శివవ్వ అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆదివారం భిక్కనూర్ గ్రామానికి వెళ్ళి మ్యాతరి శివవ్వ పార్తివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయనతోపాటు ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింహులు, సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, భిక్కనూరు గ్రామ ఉపసర్పంచ్ గోనె శ్రీకాంత్, నెల్లి గోపాల్ తదితరులున్నారు.

బీఆర్ఎస్ గురుకుల బాట పోరాట ఫలితమే మెస్ చార్జీల పెంపు

- బీఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు చెలిమెల భాను ప్రసాద్ నేత

నవతెలంగాణ-కామారెడ్డి


మాట్లాడుతున్న భాను ప్రసాద్ నేత

బీఆర్ఎస్ గురుకుల బాట పోరాట ఫలితంతోనే ప్రభుత్వం మెస్ చార్జీల పెంచిందని బీఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు చెలిమెల భాను ప్రసాద్ నేత అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ యువజన విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు చెలిమెల భాను ప్రసాద్ మాట్లాడుతూ.. శనివారం తెలంగాణ వ్యాప్తంగా వసతి గృహాల్లో, గురుకులాల్లో, కేజీవీబీలలో బీఆర్ఎస్ పార్టీ గురుకుల బాట పోరాట ఫలితంగానే మెస్ చార్జీలు పెంచిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో గురుకులాలు, పాఠశాలలో విద్యార్థులను ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రి బెడ్లను ఎక్కించారని ఆరోపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులను ఎవరెస్ట్ వంటి శిఖరాలను అధిరోహించే శక్తి సామర్థ్యాలను విద్యార్థులకు అందించే విధంగా కేసీఆర్ పాలన ఉండేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలు సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తే గురుకులాల్లోనికి, సంక్షేమ హాస్టల్లోనికి వెళ్లకుండా పోలీసులను అడ్డుపెట్టి గురుకులను బాటను అడ్డుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. విద్యాసంస్థల్లో సమస్యలను పరిష్కరించకపోతే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని రాబోవు రోజుల్లో వాటి రక్షణ కోసం వాటిలో ఉన్న విద్యార్థుల మెరుగైన భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, మసూద్, శ్రీను, గఫర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ప్రమాదబీమా చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కామారెడ్డి


చెక్కులు పంపిణీ చేస్తున్న మాజీ ప్రభుత్వ విప్

బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కులను కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ ఆదివారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సభ్యత్వ నమోదు సమయంలో వారి పేరుపై ప్రమాదబీమా ఎల్ఐసి ఇన్సూరెన్స్ పాలసీ బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రీమియం కట్టడం వలన కార్యకర్తలు ప్రమాదవశాత్తూ మరణిస్తే వారికి ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి బాధిత కుటుంబానికి రూ.2 లక్షలు మంజూరైన చెక్కును పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మాజీ జడ్పీటీసీ మీన్కురి రాంరెడ్డి, నల్లవెల్లి అశోక్, శంకర్, గెరిగంటి లక్ష్మీనారాయణ, లచ్చపేట్ మాజీ ఎంపీటీసీ బుస శ్రీనివాస్, లద్దూరి కృష్ణ యాదవ్, దినేష్ లచ్చపేట్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గాంధారి


బోరుమోటర్ బిగింపు

మండలంలోని నేరల్ గ్రామంలో తాగునీటి కష్టాలు ఏర్పడటంతో సమస్యను గ్రామ నాయకులు ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే ఆయన సొంత డబ్బులతో బోరు మోటర్ బిగింపునకు అయిన ఖర్చును ఆయన పంపించారు. తాగునీటి సమస్య పరిష్కరించడంతో నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధారి ఏఎంసి డైరెక్టర్ ఎస్.కె.అబ్బు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆళ్ల చిన్న సాయిలు, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్, నాయకులు ముంతాజ్, చిమ్మని సాయిలు, మారుతి, సాయిలు, కారోబార్ గఫూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-నిజాంసాగర్


మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

మండలంలోని బంజపల్లి గ్రామ శివారులోని పెద్ద బ్రిడ్జికి వెళ్లే రోడ్డు మార్గంలో వృద్ధురాలి మృతదేహం లభ్యమైనట్టు నిజాంసాగర్ ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బంజపల్లి గ్రామానికి చెందిన కుర్మ భూమవ్వ (70) ఈనెల 10న మతిస్థిమితం బాగా లేక ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. ఆమె కోసం అతని కొడుకు సాయిలు అన్నిచోట్ల వెతకగా ఎక్కడ ఆచూకీ లభించలేదు. ఆదివారం ఉదయం 10 గంటలకు పెద్ద బ్రిడ్జ్‌కు వెళ్లే రోడ్డు మార్గంలో వృద్ధురాలు మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా కుర్మ భూమవ్వ మృతదేహంగా గుర్తించారు. ఆమెకు మతిస్థిమితం బాగా లేక కాలకృత్యాల కోసం వెళ్లి ప్రమాదవశాత్తు పడి చనిపోయినట్టు పోలీసులు భావిస్తున్నారు. కొడుకు సాయిలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కడుపునొప్పి భరించలేక యువతి ఆత్మహత్య

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన ఎరుపుల మంజుల (26) అనే యువతి కడుపునొప్పి బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మంజుల గత కొంతకాలం నుంచి కడుపు నొప్పితో బాధపడుతోంది. పలుమార్లు ఆస్పత్రిలో చూపించినప్పటికీ నయం కాకపోవడంతో శనివారం సాయంత్రం నొప్పి తీవ్రత ఎక్కువవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి ఎరుపుల కాశయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం కోసం కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఉరేసుకుని రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-రామారెడ్డి



అనారోగ్యంతో బాధపడుతున్న రైతు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన ఉరిమి శెట్టి స్వామి (38) గత కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బిపి పెరగడంతో మనస్థాపం చెంది తన పొలంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య సమయంలో చెట్టుకొమ్మ విరిగి చెంపపై గాయమైందని భార్య ఉరిమిశెట్టి వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

తల్లీ కూతురు అదృశ్యం

- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తల్లి

నవతెలంగాణ-కామారెడ్డి



తన కూతురు ఆమె కూతురుని తీసుకొని ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయిందని కామారెడ్డి పట్టణానికి చెందిన సిద్దవ్వ అనే మహిళ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి పట్టణంలోని భవానీరోడ్‌లో నివాసముండే చాట్ల స్వరూప (35) గత ఆరు సంవత్సరాల కిందట వివాహం జరిగింది. వారికి సంయుక్త అనే కుమార్తె ఉంది. భార్యాభర్తల మధ్య గొడవ విషయంలో వేరువేరుగా ఉండటం వల్ల స్వరూప కామారెడ్డిలో తల్లితండ్రులతో కలిసి నివాసముంటుంది. ఈ నెల 4న చాట్ల స్వరూప, ఆమె తన నాలుగు సంవత్సరాల కూతురుతో కలిసి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ కోసం వెతికినా లభించలేదు. దీంతో ఆమె తల్లి సిద్దవ్వ ఫిర్యాదు మేరకు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈమె ఆచూకీ తెలిసినవారు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని పట్టణ సిఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

ఘనంగా పోచమ్మ ఆలయం వార్షికోత్సవం

నవతెలంగాణ-బోధన్

మండలంలోని పెగాడపల్లి గ్రామంలో ఆదివారం పోచమ్మ ఆలయం ఐదవ వార్షికోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్త పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో యజ్ఞం, హెూమం, పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు జిన్న లింగారెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు పోశెట్టి, హనుమంత్‌రెడ్డి, సాయిలు, మేడి రవి, నితీన్‌రెడ్డి, రామకృష్ణ, రాము, బాలాజీ, సాయిలు, అబ్బయ్య, శీను, లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా.. ప్రభుత్వ భవనం


నిరుపయోగంగా మారిన భవనం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ రైతు వేదిక వెనుక భాగంలో గతంలో అంగన్వాడీ కేంద్రం కోసం నిర్మించిన భవనం ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. గతంలో మండల పరిషత్ నిధుల ద్వారా నిర్మించిన ఈ భవనం రైతు వేదిక వెనుక భాగంలో ఉంది. ఈ భవనంలో ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించకపోవడంతో అది నిరుపయోగంగా మారింది. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఈ భవనానికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టడమే కాకుండా అది ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

యాదవ సంఘానికి నిధులు మంజూరు


పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామంలో యాదవ సంఘం అదనపు గది నిర్మాణానికి ఎస్డీఎఫ్ నిధుల ద్వారా రూ.5లక్షలు మంజూరయ్యాయి. ఆదివారం కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిధుల మంజూరుకు కృషిచేసిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డికి సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ల శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ దేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగాప్రసాద్, కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరిపెల్లి లింగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

తొర్లికొండలో కొమరవెల్లి మల్లన్న జాతర

- పాల్గొన్న బ్రాహ్మణపల్లి సింగిల్ విండో చైర్మన్ కాట్పల్లి నర్సారెడ్డి


జాతర నిర్వహిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ గ్రామంలో గల కొమరవెల్లి మల్లన్న స్వామి జాతర ఆదివారం నిర్వహించారు. జాతర సందర్భంగా గ్రామం నుంచి షిడిని తీసుకొచ్చి గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి సింగిల్ విండో చైర్మన్ కాట్పల్లి నర్సారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం మల్లన్న స్వామికి మొక్కులు సమర్పించి నైవేద్యాలతో ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలు పోలీస్ శాఖ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి

- ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సింధూ శర్మ

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ నియమ నిబంధనలను ప్రజలందరూ తూ.చ తప్పకుండా పాటించాలని జిల్లా ఇన్చార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ వెల్లడించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్ఠించరాదని, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు పార్కులు, ఐలాండ్ ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదన్నారు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుందని తెలిపారు. ఎక్కువ శబ్దంతో డీజేలను ఏర్పాటు చేయరాదని అలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డీజేలు పూర్తిగా నిషేధించారు. ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డీజే సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో నిషేదం అన్నారు. 500 మందితో కూడిన సమావేశాలు, సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమీషనర్ అనుమతి తప్పనిసరి అన్నారు. జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమీషనర్ గారి అనుమతి తీసుకోవాలని తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, డివిజన్‌లోని పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో, ఎస్ఐ లకు నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి.హెచ్. సింధూశర్మ ఉత్తర్వులను జారీచేసామన్నారు. ఈ ఉత్తర్వులు డిసెంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు అమలులో ఉంటుంది. కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరని తెలిపారు.

బెస్ట్ వైఫ్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ అందుకున్న సిహెచ్.వరలక్ష్మి


బెస్ట్ వైఫ్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకుంటున్న వరలక్ష్మి

నవతెలంగాణ-కంఠేశ్వర్

బెస్ట్ వైఫ్ ఆఫ్ ది ఇయర్ అవార్డును డొంకేశ్వర్ మండల తొండకూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ వరలక్ష్మి ఎంపికయ్యారు. ఆదివారం సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ నిర్వహించిన బెస్ట్ ఆఫ్ ద ఇయర్ అవార్డు కార్యక్రమం హైదరాబాద్‌లో అందుకున్నారు. చిత్రస్నేహం అంతర్జాల సమూహంలో ఈ సంవత్సరంలో 300పైగా చిత్రాలు వేసి బెస్ట్ ఫైవ్ ఆఫ్ ద ఇయర్ అవార్డును ముఖ్య అతిథి ఎర్రోజు వెంకటాచారి ప్రముఖ ప్రొడ్యూసర్‌లు గారి చేతుల మీదుగా అందుకున్నారు. కలం, స్నేహం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య అధ్వర్యంలో ఈ కార్యక్రమం హైదరాబాద్‌లో నిర్వహంచారు.

వేంపల్లిలో నేడు అన్నదానం

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని వేంపల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా భూమిపూజ నిర్వహించినట్టు గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. భూమిపూజ కార్యక్రమం తరువాత ఊరేగింపు, యజ్ఞం, శంకుస్థాపన ఏర్పాట్లు వుంటాయన్నారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలుకాలేదు

- బీఆర్ఎస్


మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రంలో ప్రజాపాలన విజయోత్సవ సభను కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించడం విడ్డూరంగా ఉందని, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతున్నా వారు అమలుచేస్తామన్న ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఏ ఒక్కరికి పూర్తిగా అమలు చేయలేదన్నారు. కల్యాణ లక్ష్మిలో భాగంగా ఇస్తామన్న రూ.లక్ష, తులం బంగారం మాట ఏమైందని తెలిపారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో కాలేదన్నారు. డిగ్రీ పూర్తి అయ్యి పీజీ చదువుతున్న విద్యార్థినిలకు స్కూటీలు ఇచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ అధికారంలో ఉండగా వేసిన 30 వేల ఉద్యోగాల నోటిఫికేషన్‌కు, కాంగ్రెస్ పార్టీ మేమె ఇచ్చామని అబద్దాలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మండలాన్ని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీపై ఇప్పటికైనా విమర్శలు మాని, ప్రజాపాలనపై, వారి అభివృద్ధిపై దృష్టిసారించాలని హితువు పలికారు. మీ ధోరణిలో మార్పు రాకుంటే రాబోయే కాలంలో ప్రజలే మీకు గుణపాఠం చెపుతారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జక్కని మధుసూదన్, ఏర్గట్ల పీఏసీఎస్ చైర్మన్ బర్మ చిన్న నర్సయ్య, మండల ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు దేవుడు నర్సయ్య, నాయకులు, పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి రామనుజన్‌లా అద్భుతాలు సృష్టించాలి

- అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి
- ఆల్ ఫోర్స్ మ్యాథ్ ఒలంపియాడ్ టెస్ట్‌కు స్పందన


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

శ్రీ శ్రీనివాస రామానుజన్ సేవలు చాలా విశిష్టమైనవని, ఆయన చేసిన కృషి చారిత్రాత్మక మైనదని, మరవలేనిదని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఆల్ఫోర్స్ లిటిల్ నేషనల్, నరేంద్ర హై స్కూల్ విద్యాసంస్థల్లో శ్రీ శ్రీనివాస రామానుజన్ స్మారకార్థం నిర్వహించిన అల్ఫోర్స్ మ్యాథ్ ఒలంపియాడ్ టెస్ట్ 2024 నిర్వహణ ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామానుజన్ చిన్నతనం నుండే గణిత శాస్త్రంపట్ల శ్రద్ధ చూపెడుతూ అనేక విషయాలను కనుగొని గణిత శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని రచించారని వారి సేవలను కొనియాడారు. ప్రతి విద్యార్థి రామానుజన్ వలే కృషిచేసి గణితంలో అద్భుతాలు సృష్టించడమే లక్ష్యంగా ముందుకు సాగి ఆదర్శంగా నిలవాలని చెప్పారు. రామానుజన్ విశిష్టతను తెలిపేందుకు, గణిత శాస్త్రంలో పట్టు సాధించేందుకు ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ 2024 తెలంగాణ, మహారాష్ట్రలో అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వివిధ పాఠశాలల కు చెందిన 5 నుండి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించారు. మండలంలోని ఆల్ఫోర్స్ లిటిల్ నేషనల్, నరేంద్ర హై స్కూల్ విద్యాసంస్థలో నిర్వహించిన ఈ పరీక్షల్లో సుమారు 494 విద్యార్థులు పాల్గొని వారు ప్రతిభను చాటారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షకు సుమారు 15809 మంది విద్యార్థులు హాజరై, ప్రతిభను చాటారని చెప్పారు. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు, మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 22న అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల యజమాన్యాలు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, శ్రేయోభిలాషులు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యా సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెూటల్ మేనేజ్మెంట్ రంగంలో మంచి పేరు తీసుకురావాలి

- బోధన్ ఎమ్మెల్యే



యువి హోటల్ మేనేజ్ మెంట్ ఆఫ్ కాలేజీను ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భవిష్యత్తులో హెూటల్ మేనేజ్మెంట్ ఆఫ్ కాలేజీ రంగంలో మంచి పేరు తీసుకురావాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని గంగాస్తాన్ ఫేస్-1లో యువి హెూటల్ మేనేజ్ మెంట్ ఆఫ్ కాలేజ్‌ను ఆదివారం మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా లాంటి పెద్ద దేశాలు వివిధ వ్యాపార వాణిజ్య సమూహాలతో పాటు హెూటళ్లకు కూడా అంతే ప్రత్యేక స్థానం కల్పిస్తారని, అందుకే అక్కడ హెూటళ్లకు ఆదరణ ఎక్కువగా ఉంటుందని అన్నారు. హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులు పూర్తి చేసిన వారు విదేశాలతో పాటు మనదేశంలో స్వతహాగా హెూటళ్లు నెలకొల్పి ఆహార ప్రియులను ఆకర్షిస్తున్నారన్నారు. హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులు ఇదివరకు హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలకే పరిమితమై ఉండేదని కానీ ప్రస్తుతం నిజామాబాద్ నగరంకు ఇక్కడున్న నిరుద్యోగులకు హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులను అందివ్వడానికి నిర్వాహకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. యువి కాలేజ్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ నిర్వాహకుడు సుజన్ కుమార్ భవిష్యత్తులో హెూటల్ మేనేజ్మెంట్ ఆఫ్ కాలేజీ రంగంలో మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పి చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఎస్ఎస్ఏ ఉద్యోగుల వినతి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-ఏర్గట్ల

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా శనివారం ఏర్గట్లకు వచ్చిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఏర్గట్ల సమగ్రశిక్ష ఉద్యోగులు కలిసి తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. తమను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని, ప్రతి ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 5 లక్షలు కల్పించాలని కోరారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల ఎక్స్ గ్రేషియా కల్పించాలని,61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని అన్నారు. తమ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏర్గట్ల మండల సమగ్రశిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

బిజెపి రాజకీయ విధానం

రాజ్యాంగ మూల సూత్రాలకే ప్రమాదం

- మార్క్సిస్టు- అంబేద్కరిస్టు సైద్ధాంతిక రచయిత సాదు మాల్యాద్రి



మాట్లాడుతున్న మార్క్సిస్టు- అంబేద్కరిస్టు సైద్ధాంతిక రచయిత సాదు మాల్యాద్రి

నవతెలంగాణ-కంఠేశ్వర్

బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ ఆర్థిక సామాజిక సాంస్కృతిక విధానాల వల్ల రాజ్యాంగ మౌలిక సూత్రాలకే పెను ప్రమాదమని మార్క్సిస్టు - అంబేద్కరిస్టు సైద్ధాంతిక విశ్లేషకులు రచయిత సాదు మాల్యాద్రి ఆందోళన వ్యక్తం చేశారు. బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్‌పి తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో రెండో రోజు ప్రతినిధుల సభకు ముఖ్య అతిథిగా ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 75 సంవత్సరాల స్వాతంత్ర్యం అనంతరం ఇంకా దేశంలో కుల వివక్షతతో కూడిన అసమానతలు పెరిగాయని తెలిపారు. భారత బహుజన శ్రామిక ప్రజలు గౌతమ బుద్ధుడు, మహాత్మా జోతి బాపూలే, సావిత్రమ్మ పూలే, అంబేద్కర్, సాహు మహారాజ్, పెరియార్ లాంటి మహనీయుల ఆలోచన విధానంతో ఉద్యమించడం ద్వారా బిజెపి మతోన్మాద రాజకీయాలను ఓడించడం సాధ్యమవుతుందని సాదు మాల్యాద్రి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా సోషలిస్టు విప్లవ శక్తులు పార్లమెంటరీ ప్రజాస్వామ్య ద్వారా అధికారంలోకి వస్తున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో శ్రీలంకలో మార్క్సిస్టు పార్టీ నేత ఆ దేశ అధ్యక్షుడిగా ఎన్నికైన విషయాన్ని గుర్తు చేశారు.

50 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పాలనను వ్యతిరేకించే బిజెపి నాయకులు వాజ్‌పేయ్ ఐదు సంవత్సరాలు, ప్రస్తుత మోదీ నాయకత్వంలో 11 సంవత్సరాలు మొత్తం 16 సంవత్సరాల పాటు దేశాన్ని పాలించిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ పాలన కంటే ఏ విషయంలో భిన్నంగా ఉందని సాదు మాల్యాద్రి ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా మద్దతు ధర కోసం ఉద్యమించిన రైతులపై కనీస వేతనాల చట్ట కోసం ఉద్యమించిన కార్మిక వర్గంపై మోదీ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అణిచివేత చర్యలకు పాల్పడుతుందన్నారు.

రెండవ రోజు ప్రతినిధుల సభకు ఆ పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు వడ్ల సాయి కృష్ణ, ముద్రకోల ఆంజనేయులు, పోషవ్వ, సి.హెచ్. కళా, అరుణలు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్ధి రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సబ్బని లత, బ్రాహ్మణపల్లి జగదీష్, మహిముద్, నాగారపు ఎల్లయ్య, ఎం.అజయ్, మనున్ జీజా బాయి, పద్మిని వాగ్మారే, ఎస్.డి.సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు


ఆటలు ఆడుతున్న పెన్షనర్స్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆనందోత్సవాల నడుమ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున పోటీలను నిర్వహించారు. పురుషులకు మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవన్‌లో మహిళలకు సిఎస్ఐ చర్చి కాంపౌండ్‌లో డిసెంబర్ 17 పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలను నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఆటల పోటీలను జిల్లా గౌరవాధ్యక్షులు శాస్త్రుల దత్తాత్రేయ రావు ప్రారంభించారు. చర్చి కాంపౌండ్‌లో మహిళల కోసం జరిగిన ఆటల పోటీలను ఉపాధి శిక్షణ శాఖ మాజీ జిల్లా అధికారి డి. లక్ష్మీనారాయణ ప్రారంభించారు. స్కిల్ గేమ్స్ అయిన ఇండియన్ టాగ్, బకెట్ అండ్ బాల్, వాటర్ కాయన్, పాసింగ్ బాల్, లూడో, ఫాస్ట్ వాకింగ్, చెస్, తదితర పోటీలను నిర్వహించి విజేతలను ప్రకటించారు. మహిళల్లో క్రీస్తు కుమారి, స్వర్ణలత, పద్మలత, పద్మ కుమారి గెలుపొందారు. రిటైర్డ్ ఉద్యోగులు హమీరుద్దీన్, లక్ష్మీనారాయణ, సాయి రెడ్డి, అంసోజీ రావు, మేఘరాం, మధుసూదన్, కాలింగ్ బాస్కెట్లో రాధాకృష్ణ తదితరులు గెలుపు పొందారు.

మాలలకు రాజకీయ, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఆనంపల్లి ఎల్లయ్య
- ఇకముందు చైర్మన్ పదవులలో మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలి


మాట్లాడుతున్న మాల మహానాడు జిల్లా అధ్యక్షులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్రంలో మాలలకు రాజకీయ, ఉద్యోగ పరంగా అవకాశాలు కల్పించాలని, ఇకముందు ఇచ్చే చైర్మన్ పదవులలో మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఆనంపల్లి ఎల్లయ్య అన్నారు. ఆదివారం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో మాల మహానాడు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్రంలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో ఇంకో మంత్రి పదవి ఇవ్వాలని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు దాదాపు 40 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇవ్వడం జరిగిందని, కాని మాల కులస్తులకు ఏ ఒక్క చైర్మన్ పదవి ఇవ్వలేదు కాబట్టి ఇక ముందు కార్పొరేషన్ పదవులలో మాల కులస్తులకు ఇవ్వాలన్నారు. టీజీపీఎస్సీ సభ్యులుగా మాల కులస్తులకు ఇవ్వాలని, ఉన్నత విద్యా మండలి పదవులలో మాలలను ప్రాముఖ్యత ఇవ్వాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పటి నుంచి ఇప్పటివరకు ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ కమిషన్ పదవులు ఇవ్వలేదని సూచించారు. ఇప్పుడు ఈ రాష్ట్రంతో మాలలు 10-15శాతం ఉన్నారు. కావున కుల గణన జరిగిన తర్వాత జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ పరంగా ఉద్యోగ పరంగా అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ తో ఎలెక్షన్స్‌తో మాలలకు ఓటు వెయ్యొద్దని మతతత్వ పార్టీలకు వత్తాసు పలుకుతూ ప్రచారం చేసిన నాయకులే మనువాదులు అన్నారు. ఈ విషయాన్ని గమనించ వలసిందిగా కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు టీం మాజీ చైర్మన్ దేవిదాస్, మాల మహానాడు జిల్లా కార్యదర్శి వినయ్, నగర మాల మహానాడు జిల్లా కార్యదర్శి గైని దయాసాగర్, నీలకంఠేశ్వర్ మాల సంఘం కార్యదర్శి పోశెట్టి, నీలకంఠేశ్వర్ మాల సంఘం కోశాధికారి గోపు మురళి, మాల సంక్షేమ సంఘం గంగస్థాన్ 2 కార్యదర్శి గంగాధర్, చంద్రకాంత్, సాయిలు, గంగాధర్, దయానంద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపౌర్ణమి ఉత్సవాలు


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

శ్రీ దత్తసాయి బాబా దేవస్థానం మాధవ్‌నగర్ నందు గురు పౌర్ణమి పురస్కరించుకొని దత్తాత్రేయ స్వామి అభిషేకం, డోలారోహణ కార్యక్రమం ఈవో రవీందర్ గుప్త ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం | డిసెంబర్ 16, 2024 | www.navatelangana.com

జీవో నెంబర్ 29 రాష్ట్ర ప్రభుత్వం పున: సమీక్షించాలి

- మాల మహానాడు జిల్లా నాయకులు ఎడ్లరాజు, సుతారి సుధాకర్

నవతెలంగాణ-కామారెడ్డి

జీవో నెంబర్ 29 రాష్ట్ర ప్రభుత్వం పున:సమీక్షించాలని, ఈ జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం జరుగుతుందని మాల మహానాడు జిల్లా నాయకులు ఎడ్లరాజు, సుతారి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఇటీవల తీసుకొచ్చిన జీవో నెంబర్ 29ను రాష్ట్ర ప్రభుత్వం పున:సమీక్షించాలని అన్నారు. ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ, ఎస్టి, బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరిగే విధంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పేరుమండ్ల రాజనర్సింహ, కంకణాల రమేష్, గోనుగొప్పుల లింగం, నాలుక స్వామి పాల్గొన్నారు.

సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సోనియా శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బలేరావు సోనియా శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సోనియా మాట్లాడుతూ.. చలికాలంలో చలి విపరీతంగా పెడుతున్నందున రోడ్లపై, బస్టాండ్, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాలలో భిక్షాటన చేసుకొని జీవించేవారికి ఉండేందుకు నివాసాలు లేక రోడ్ల పక్కన, బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలలో నిద్రిస్తారని, గత రెండు మూడు రోజుల నుంచి చలి ఎక్కువగా ఉండడంతో వారు చలికి ఇబ్బంది పడడంతో వారికి 150 దుప్పట్లను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ బలేరావు శంకర్, ముఖ్య సలహాదారు బలేరావు కరణ్, కోశాధికారి బలేరావు అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



గాడిద పాలకు డిమాండ్

- దగ్గు, దమ్ము, సర్దికి గాడిద పాలు విక్రయం
- లీటరు రూ. 5నుంచి 7వేలకు వరకు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

గాడిదలకు, వాటి పాలకు ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. దగ్గు, దమ్ము, సర్ది వంటివి వాటికి చిన్నారులకు గాడిద పాలను తాగిస్తున్నారు. ఈపాలధర లీటరుకు ఐదువేల నుంచి ఏడువేల వరకు పలుకుతోంది. దీన్ని బట్టి చూస్తే గాడిదలకు, వాటిపాలకు ఎంత డిమాండ్ ఉందో చెప్పనవసరంలేదు.

గాడిద పాలమ్మ.... గాడిద పాలు అని జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్, గంగాస్థాన్, ప్రగతి నగర్‌తో పలు ప్రాంతాలలో గాడిద పాలు విక్రయిస్తున్నారు. జలుబు, దగ్గు, దమ్ము అస్తమా, తిమ్మిర్లు, వాతం ఉన్నవారు గాడిద పాలు తాగితే తగ్గుతాయని అమ్మేవారు అంటున్నారు. చిన్న జెండుబామ్ సీసా అంత పాలు 40 రూపాయలకు అమ్ముతున్నారు. వీరు చలికాలంలో మాత్రమే గాడిద పాలు విక్రయించడానికి వస్తుంటారు.

పుష్కలంగా ప్రొటీన్లు..

గాడిద పాలలో వివిధ రక్షిత ప్రోటీన్లు (లాక్టాల్బుమిన్, లైసోజైమ్, లాక్టోఫెర్రిన్, లాక్టోపెరాక్సిడేస్, ఇమ్యునో గ్లోబులిన్లు) పుష్కలంగా ఉంటాయని, బలమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీ ఫంగల్, హైపోగ్లైసీమిక్, యాంటీపరాసిటిక్, యాంటీట్యూమర్ వంటివి ఉపయోగ పడతాయని వైద్య నిపుణుల అంటున్నారు.

లీటరు రూ.5వేల నుంచి 7వేల వరకు

గాడిద పాలకు మార్కెట్లో లీటరు 5000 నుంచి 7000 రూపాయల వరకు పలుకుతుందని ప్రముఖ వ్యాపారవేత్తలు అంటున్నారు. ఈపాలు ఎన్నో రకాల వైద్యానికి ఉపయోగపడడంతో కొనుగోలు చేస్తుండడంతో డిమాండ్ ఉందని చెబుతున్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్- ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జేపీ గంగాధర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతన 26వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులదంర్నీ పర్మినెంట్ చేసి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో సమ్మె సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శిబిరాలకు వద్దకు వచ్చి మేము అధికారంలోకొస్తే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చే సంవత్సరం గడుస్తున్న రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవటం అన్యాయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కోశాధికారి భాను మండల అధ్యక్షులు సావీన కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 17న ఇందిరా పార్క్‌వద్ద జరిగే గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నా కార్యక్రమానికి జిల్లాలో గల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా నాయకురాలు ఎం.భారతి, మండల ఉపాధ్యక్షులు సోప్పరి గంగాధర్, కార్యదర్శి సంతోష్, నాయకులు రాథోడ్ గణేష్, సర్వర్ లక్ష్మి, పరాగారి రాజన్న, జి రేణుక ,పాల్నాటి సాయిలు, యల్లమూరి సత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేపీ గంగాధర్

మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని మున్నూరుకాపు సంఘంలో మున్నూరు కాపు సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షులుగా కల్లూరి సిద్ధరాం, గౌరవ అధ్యక్షులుగా వెంకట నరసింహులు, ఉపాధ్యక్షులుగా తిరుమలయ్య, రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్, కార్యదర్శులు బాలరాజు, కోశాధికారి మల్లేశం, కార్యవర్గసభ్యులు నర్సింలు, రవి, బాబు, కోఆర్డినేటర్‌గా స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భిక్నూర్ మండల మున్నూరుకాపు పెద్దలు, సంఘం సభ్యులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ఎన్నికైన నూతన కార్యవర్గం

బర్ల కాపరి మృతి

నవతెలంగాణ-ముప్కాల్


చిన్నసాయిలు మృతదేహం

కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ముక్క చిన్న సాయిలు (38) గత రెండు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం మండలంలోని రెంజర్ల గ్రామానికి వలస వచ్చారు. రెంజర్ల గ్రామంలో బర్ల మంద మేపుటకు జీతం ఒప్పందం కుదుర్చుకున్నారు. రోజు వారీగా శనివారం మూడున్నర గంటల సమయంలో చెరువులో గేదెలకు నీటిని తాగించేందుకు వెళ్లాడు. కొన్ని గేదెలు చెరువు లోపలికి వెళ్లగా వాటిని బయటికి తోలుకు రావడానికి వెళ్ళాడు. ఆ క్రమంలో ప్రమాదవశాత్తు ఈత రాక చెరువులో మునిగిపోయాడు. ఆదివారం సాయంత్ర చెరువులో నుండి అతని శవం బయటికి తేలిందని పోలీసులు తెలిపారు. మృతుని భార్య నవీత ఇచ్చిన ఫిర్యాదు మేర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రజినీకాంత్ తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి


ప్రమాదస్థలంలో గాయపడ్డ ఇరువురు

నవతెలంగాణ-బాల్కొండ

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. బాల్కొండ ఎస్ఐ బి నరేష్ తెలిపిన వివరాలు ప్రకారం.. నిర్మల్‌కు చెందిన ఎండి అద్నాన్, షేక్ ఫైజల్ వీరిద్దరూ నిర్మల్ నుండి నిజాంబాద్ కు పని నిమిత్తం పల్సర్ బైక్ వెళ్తున్నారు. జాతీయ రహదారి 44 పై బాల్కొండ శివారులో వీరి వాహనానికి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో వీరిద్దరికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన అద్నాన్ (20) మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

ఆర్యక్షత్రియ మండల కమిటీ ఎన్నిక


ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

నవతెలంగాణ-లింగంపేట్

ఆర్య క్షత్రియ మండల కమిటీని ఆదివారం మోతే గ్రామంలో ఎన్నుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఆర్య క్షత్రియ గ్రామ కమిటీ అధ్యక్షులు మోతె గ్రామంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులతో పాటు మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వజీర్ రాజు, ఉపాధ్యక్షుడిగా భీంరావు, సెక్రటరీగా వజీర్ శంకర్ రావు, సలహాదారులుగా వజీర్ రాజేశ్వర్‌రావు, వజీర్ ప్రభాకర్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తితో ఆర్యక్షత్రియ వీరుడిగా ధర్మ రక్షణలో తమ వంతు పాత్ర పోషిస్తామని, ఎల్లవేళలా క్షత్రియ వర్గానికి అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.

చలికాలం.. జాగ్రత్తలు తప్పనిసరి

- పౌష్టికాహారం తీసుకోవాలి
- పిల్లలు, వృద్ధుల పట్ల మరింత కేర్ అవసరం
- నిత్య ఈఎన్‌టి సర్జన్ డాక్టర్ సీఎస్ చైతన్య

నవతెలంగాణ-ఆర్మూర్



చలి తీవ్రత రోజుకు పెరుగుతుందని, పౌష్టికాహారం, గోరువెచ్చని నీరు తీసుకోవాలని , ముఖ్యంగా చెవి, ముక్కు, గొంతు తదితర సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణానికి చెందిన నిత్య ఈఎన్‌టి సర్జన్ డాక్టర్ సిఎస్ చైతన్య ఆదివారం తెలిపారు. చల్లటి గాలులు వణికిస్తున్నాయని, చలిగాలులు అనేక రకాల వ్యాధులను కూడా మోసుకొస్తున్నాయని, ఫ్లూ, సైనసైటిస్, ఊపిరితిత్తుల్లో వైరల్ ఇన్‌ఫెక్షన్, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి(సీవోపీడీ), ఆస్తమా వంటి సమస్యలు తలెత్తుతాయని అన్నారు. దగ్గు, జలుబు, గొంతునొప్పి, తీవ్రత ఎక్కువగా ఉన్నవారికి ఆయాసం, న్యూమోనియా వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. చలి ఎక్కువగా ఉన్న సమయాల్లో మాస్కులు ధరించాలని, దీంతో వైరస్ సోకదని, ఎవరైనా వాతావరణాన్ని అంచనా వేసుకుని బయటకు రావాలని, మరీ చలితీవ్రత అధికంగా ఉంటే బయటకు రాకుండా ఉంటే మంచిదని తెలిపారు. ముఖ్యంగా శ్వాసకోశ సంబంధ వ్యాధులతో బాధపడేవారు బయటకు రాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. చలి తీవ్రత నేపథ్యంలో ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులు, గర్భిణులు, బాలింతలు, మహిళలు సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వృద్ధులు వేడివేడిగా సరైన ఆహారం తీసుకోవాలని, పూర్తిగా కప్పి ఉంచేలా వస్త్రాలను ధరించాలని, చలిగాలులు ఉన్నప్పుడు చిన్నారులను బయట తిప్పకూడదని తెలిపారు. ఎక్కువరోజులు ముక్కు నుంచి రక్తం రావటం వంటి లక్షణాలు కన్పిస్తే వెంటనే ఈఎన్‌టి డాక్టర్‌ను సంప్రదించాలని, చలిగాలుల్లో ఆరు బయట పనిచేసే కార్మికులు, వీధుల్లో గడిపే నిరాశ్రయులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చలికాలంలో వ్యాధి నిరోధకత తక్కువగా ఉంటుందని, దీంతో పౌష్టికాహారం తీసుకోవడం చాలా మంచిదని తెలిపారు. ముఖ్యంగా సిట్రస్ జాతికి చెందిన ఉసిరి, నిమ్మకాయల రసం తీసుకోవాలని, ఎక్కువగా నీటిని తాగాలని, కాచి చల్లార్చిన నీటిని తాగడం మరింత మంచిదని తెలిపారు.

అలర్జీల సమస్య ఉన్నవారిలో....

అలర్జీల సమస్య ఉన్నవారిలో ముక్కులోని మ్యూకస్ పొరల్లో ఇన్ఫ్లమేషన్ కారణంగా వాపు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ముక్కు ద్వారా గాలి సాఫీగా లోపలికి వెళ్లే ప్రక్రియలో కొంత అడ్డంకులు ఏర్పడతాయన్నారు. ఈ అడ్డంకుల కారణంగానే ముక్కు దిబ్బడ వస్తుందని, దాంతో గాలిని బలంగా పీల్చడం లేదా నోటితో గాలి పీల్చాల్సి వస్తుందని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి ఈఎన్‌టి వైద్యులను సంప్రదించాలని, తమ హాస్పిటల్‌లో అత్యాధునికమైన పరికరాల ద్వారా చెవి, ముక్కు, గొంతు వ్యాధుల నిర్ధారణ చేసి ఎండోస్కోపీ మైక్రోస్కోపీ, మైక్రో డి బ్రైడర్ ద్వారా ఆపరేషన్లు చేస్తున్నట్లు చెప్పారు.

ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డును అందుకున్న ఏకార్ పాషా

నవతెలంగాణ-రెంజల్

2024 సంవత్సరానికి గానూ ఉత్తమ సర్పంచ్‌గా సాటాపూర్ తాజా మాజీ సర్పంచ్ ఏకార్ పాషా ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డును అందుకున్నారు. ఆదివారం దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఆంధ్ర అసోసియేషన్ ఆడిటోరియంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బిఎస్ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు.సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఏకార్ పాషా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షులు మున్వీర్ సింగ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం


కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలో ఆదివారం వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో గురు చరిత్ర, పారాయణం, గోమాత పూజ నిర్వహించారు. మధ్యాహ్నం మహాత్ముల సందేశాలు వీడియో ద్వారా వినిపించారు. తాడ్వాయి, కరీంనగర్, బీదర్, మెదక్, మహారాష్ట్ర, హైదరాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ బండారి సంజీవ్, మాజీ వైస్ ఎంపీపీ ముదాం నరసింహులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబీరి శ్యామ్‌రావు, బాలకిషన్ రావు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మేకలరాజు, రామగోనల్ల రాజాగౌడ్, ఆంజనేయులు, మాతాజీ భక్త బృందం ట్రస్ట్ సభ్యులు తదితరులు ఉన్నారు.

గ్రూప్ -2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్)

నవతెలంగాణ-కంఠేశ్వర్

గ్రూప్-2 రెండవ సేషన్స్ పరీక్ష నేపద్యంలో అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పలు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. 63 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమిషనర్ (ఏ.ఆర్) శంకర్ నాయక్ ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.ఐలు సిబ్బంది బందోబస్తులో ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని హంగర్గఫారం గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బర్ల మధు ఆధ్వర్యంలో సంజీవిని హాస్పిటల్, కోటగిరి వారి తరపున, డాక్టర్ ఇంతియాజ్ బేగం ఎంబిబిఎస్ 120 మందికి పరీక్షలు నిర్వహించారు. అవసరైమన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. గ్రామం తరపున సంజీవిని హాస్పిటల్ సిబ్బందికి, బర్ల మధు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎజాస్ ఖాన్, విలేజ్ ప్రెసిడెంట్ సజ్జత్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్


జాతరలో పాల్గొన్న గ్రామస్తులు

ఘనంగా ఆలూరు కండేరాయుడు మల్లన్న జాతర

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూరు మండల కేంద్రంలో వీడీసీ ఆధ్వర్యంలో ఆదివారం కండె రాయుడు మల్లన్న జాతర, రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు నైవేద్యాలు సమర్పిస్తూ, మొక్కులు తీర్చేందుకు పెద్ద ఎత్తున బారులు తీరారు. గ్రామం, ఇతర గ్రామాల నుండి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున బోనాలతో పాటు రంగురంగు బంతిపూలతో అందంగా షిడి (రథం) ను డప్పు, కుర్మా డోలు, వాయిద్యాలతో గుడి చుట్టూ 19 ప్రదక్షిణలు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని వీడిసి అధ్యక్షులు బార్ల ముత్యం తెలిపారు. ఈ సందర్భంగా బార్ల ముత్యం మాట్లాడుతూ 22న రెండవ రథోత్సవం నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, జాతరకు సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెలదేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ పాల్గొని తులాభారం వేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ధర్మారావుపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి నర్సారెడ్డి గత కొన్ని రోజుల క్రితం చేతికి గాయమవడంతో విషయాన్ని తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ బాధితుడి ఇంటికి వెళ్లి ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట జిల్లా మాజీ కో ఆప్షన్ మొయినుద్దీన్, శ్రీనివాస్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ కమలాకర్ రావు, సీనియర్ నాయకులు రమేష్, జనార్ధన్ రెడ్డి, కుమ్మరి లింగం, అల్వాల గంగరాజు, మహేందర్ గొల్ల, రవి, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్